# RAYALASEEMA UNIVERSITY

(A State University Established by the Govt. of A.P.)
**KURNOOL - 518 007, ANDHRA PRADESH.**

**Prof. N. Narasimhulu**
**Director of Admissions**

**Mobile : 94412 23189**
**E-mail : dr.n.narasimhuluknl@gmail.com**

తేది. 05.12.2025

**పత్రికాప్రకటన**

రాయలసీమ విశ్వవిద్యాలయంలో2025 – 26 విద్యాసంవత్సరానికి ఎం.ఎస్సి., ఎం.ఎ., మరియు ఎం.కాం. మొదలైన పి.జి. కోర్సుల్లో ప్రవేశానికి స్పాట్ అడ్మిషన్లు (GO Rt. No. 230 తేది. 04.12.2025 ప్రకారం) నిర్వహించనున్నట్లు వర్సిటీ డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ ఆచార్య ఎన్. నరసింహులు ఒక ప్రకటనలో తెలిపారు. యూనివర్సిటీ కాలేజీలో కన్వీనర్ కోటాక్రింద మిగిలినసీట్లకు ఈ స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నామన్నారు. ఈ స్పాట్ అడ్మిషన్లలో చేరడానికి ఆసక్తి ఉన్న APPGCET – 2025లో అర్హత సాధించని మరియు PGCET కు హాజరుకాని విద్యార్థినీ విద్యార్థులు నిర్ణీత దరఖాస్తుతోపాటు, విద్యార్హతలకు సంబంధించిన ధృవీకరణ పత్రాలతో 09.12.2025 వ తేదీ మంగళవారంలోపు యూనివర్సిటీలోని డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ కార్యాలయంలో (అకడమిక్ బిల్డింగ్ – III) దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఎంపికైన విద్యార్థులు 10.12.2025 వ తేదీ బుధవారం ఉదయం 10.00 గంటలకు తమ ఒరిజినల్ ధృవపత్రాలు, కుల ధృవీకరణపత్రాలతోపాటు హాజరై రిజిస్ట్రేషన్ మరియు ట్యూషన్ ఫీజులను అదేరోజు చెల్లించాల్సి ఉంటుందన్నారు. స్పాట్ అడ్మిషన్లో చేరే విద్యార్థులకు ఫీజురీఇంబర్స్‌మెంట్ సౌకర్యం వర్తించదన్న విషయాన్ని గమనించాల్సిందిగా ఆయన సూచించారు. కోర్సులవారీగా ఖాళీసీట్లతోపాటు కోర్సుఫీజుల వివరాలకోసం వర్సిటీ వెబ్‌సైట్ www.rayalaseemauniversity.ac.in సందర్శించవలసినదిగా ఆచార్య నరసింహులు తెలిపారు.

Director, DOA
Directorate of Admis
RUPGCET
Rayalaseema University
Kurnool